గణనాథుడికి ఘనంగా పూజలు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పూజలు కొనసాగుతున్నాయి. నేటితో నవరాత్రులు పూర్తి కానున్న సందర్భంగా పలు మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు మండప నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కొన్ని మండపాల్లో నిమజ్జన ఏర్పాట్లపై దృష్టి సారించారు. సోమవారం పలు మండపాల్లో నెలకొని ఉన్న గణనాథులను పలు పార్టీలకు చెందిన నాయకులు సందర్శించి పూజలు నిర్వహించారు. అదే విధంగా నృత్య కళాకారులు తమ అభినయాన్ని ప్రదర్శించి ఆకట్టుకుంటున్నారు. పలువురు భక్తులు వినాయక లడ్డూను వేలం పాటలో లక్షల్లో దక్కించుకుంటున్నారు.
– కూకట్‌పల్లి





శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భుజంరావు, తదితరులు



జయనగర్ కాలనీలో ..



మోతీనగర్ కమ్యూనిటీ హాలులో..మానస ఐరా కళాకారులు



యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అంజయ్యనగర్‌లో..



శ్రీ వివేకానందనగర్‌లో..



శ్రీ వివేకానందనగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



కమల ప్రసన్న నగర్‌లోని..



చక్రధారి నగర్ కాలనీలో..



ఆల్విన్‌కాలనీలో..



మూసాపేటలో..



గణనాథునితో చిన్నారి



ప్రత్యేక పూజల్లో వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో..



చక్రధారి నగర్ కాలనీలో..



శ్రీ సంజీవని ఆంజనేయస్వామి ఆలయంలో..



కైత్లాపూర్‌లో..



కేపీహెచ్‌బీకాలనీలో..



మూసాపేటలో..





రాఘవేంద్ర నగర్‌లో..



సేవాలాల్‌నగర్‌లో..



మారుతినగర్ కాలనీ వాసులు

పనులు వేగవంతం చేయాలి



గుర్రపుడెక్క తొలగింపు పనులను పరిశీలించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ అంబీర్ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న గుర్రపుడెక్క తొలగింపు పనులను జీహెచ్‌యంసి అధికారులతో కలిసి సోమవారం స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబీర్ చెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అధికారులు వర్కు ఇన్‌స్పెక్టర్ మహదేవ్, దేవి, నాయకులు నిరంజన్ గౌడ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఖాజా నగర్, ఎల్లమ్మబండలోని మసీదుల్లో మిలాద్-ఉన్-నబీని పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినం భక్తి శ్రద్ధలతో ప్రజలందరూ జరుపుకుంటారని, మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను బోధించారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు సయ్యద్ గౌస్, నవాజ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

చిన్నారులకు సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్‌లను ప్రదానం చేస్తున్న ఆలయ చైర్మన్ సత్యనారాయణ

మోతీనగర్: సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరం వారికి అందించవలసిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ వివిఎస్‌వి సత్యనారాయణ పేర్కొన్నారు. గత తొమ్మిది రోజుల నుంచి మూసాపేట పాండురంగనగర్‌లోని దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీ ప్రసన్న దేవాలయంలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు పాండురంగనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వి. ఉదయ్ కుమార్‌తో కలిసి ఆయన సర్టిఫికెట్‌లను,షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంప్రదాయాలు, దేశభక్తి, ఆధ్యాత్మికం సమాజంలో మంచి పనుల గురించి తెలుసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి సిటిజన్ కో–ఆపరేటివ్ సొసైటీ, కూకట్‌పల్లి బ్రాంచ్ సోమవారం 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో 95 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను సోమవారం అందజేశారు. ఈ పురస్కారాలను మేనేజింగ్ డైరెక్టర్ కె. వెంకట సుబ్బయ్య, చీఫ్ మేనేజర్ జి. తాతాజీ, సిబ్బంది అందజేశారు.

అర్హులందరికీ 'సంక్షేమ ఫలాలు'



సమస్యలను వింటున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ప్రాంతాలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం షాపూర్‌నగర్‌లోని నివాసానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే విశ్వకర్మ కుల సంఘం నాయకులు భగవానుడి జయంతి ఉత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

కరాటే పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



మాస్టర్ కృష్ణతో పతకాలు సాధించిన భూమ్స్ అకాడమీ విద్యార్థులు

కుత్బుల్లాపూర్: కరాటే పోటీల్లో కుత్బుల్లాపూర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. భూమ్స్ అకాడమీ నుంచి మొత్తం 14 మంది విద్యార్థులు 3 కేటగిరీల్లో పోటీపడి ఏకంగా 26 ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణుల్లో పతకాలు సాధించారు. శిక్షకుడు కృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో పది బంగారు, 8 వెండి, మరో ఎనిమిది కాంస్య పతకాలను గెలుచుకున్నారు. గతంలో వివిధ జిల్లాల్లో జరిగిన పోటీల్లో సైతం తమదైన శైలిలో ప్రతిభ చాటుతూ వచ్చారు. మండల, జిల్లా ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనపరుస్తూ ఇండియా తరఫున ఆడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణ తెలిపారు.

కబ్జా కోరల్లో నాలాలు

జీడిమెట్ల: సుభాష్‌నగర్ నాలాల అక్రమణలను అపడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీలోని ఇళ్ల మధ్యలో ఉన్న నాలాలు అక్రమించి ప్రహరీలు ఇళ్లు నిర్మించుకుంటున్న అధికారులు మాకేం పట్టదన్నట్లు వ్యవహరించారంటున్నారు. నాలాల అక్రమణలైనందునే భారీ వర్షం కురిసినప్పుడు గంపలబస్తీతో పాటు సుభాష్‌నగర్ ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరుతుంది. రోజు బస్తీలు కాలనీల్లో తిరిగే సర్కిల్ అధికారులకు గానీ సిబ్బందికి గానీ నాలాల అక్రమణ కనిపించలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

◆ సుభాష్‌నరగ్ ప్రాంతం పూర్తిగా ఫాక్స్‌సాగర్ చెరువు కింద ఉంటుంది. చెరువు కింద లే అవుట్‌లు చేసి అమ్మకాలు చేసినపుడు చెరువు నిండినపుడు, తూము నుంచి నీరు వదిలినపుడు నీరు సాఫీగా వెళ్లేలా నాలాలు కాలువలు తీశారు. అప్పట్లో ఇళ్లు నిర్మించుకున్నవారు నాలాలు, కాలువలను వదిలేసి ఇళ్లు నిర్మించారు.

గడిచిన పదేళ్లలో ముమ్మరంగా కబ్జాలు..

గడిచిన పదేళ్లలో కొంతమంది స్వార్థంతో నాలాలు, చెరువు నీరు వెళ్లేలా ఉన్న కాలువలను వారి ప్లాట్లలో కలుపుకొని గోడలు నిర్మించుకున్నారు. కొంతమంది ఏకంగా నాలాలు ఉన్న చోట్ల 30 నుంచి 40 గజాల్లో ఇళ్లను నిర్మించుకున్నారు. ఒకరిని చూసి ఒకరు నాలాలు, కాలువలను పూర్తిగా అక్రమించారు. కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో అక్రమించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

అక్రమణలు గుర్తించి చర్యలు తీసుకోవాలి..

మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులు నాలా అక్రమణలను గుర్తించి కూల్చివేతలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే భారీ వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లల్లోకి వరద నీరు వచ్చి పెద్ద నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు అని కాలనీ పెద్దలు అంటున్నారు. అధికారులు పట్టించుకుని కబ్జాకు గురైనా నాలాలను, కాలువలను తిరిగి ఏర్పాటు చేయాలని ప్రజలకు కోరారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

జగద్గిరిగుట్ట: టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను సోమవారం జగద్గిరిగుట్టకు చెందిన టీపీసీసీ ఓబీసీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కో ఆర్డినేటర్ గడ్డమీది భరత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌కు మెమెంటోను అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.